# వేరే సంస్కృతికి చెందిన తన యజమానికి ఒక బానిస బాలిక సహాయపడింది

మనవలె కాకుండా భిన్నమైన సంస్కృతీ సంప్రదాయాలు గలవారిని ప్రేమించాలని పిల్లలకు బోధించండి.

**ప్రార్థన :** ప్రియమైన ప్రభువా, తమవలె కాకుండా భిన్నమైన సంస్కృతి, భిన్నమైన వేషధారణగల వారిని పిల్లలు ప్రేమించడానికి మరియు గుడ్డి, చెవిటి, మూగ వంటి వికలాంగులను కూడ ప్రేమించడానికి ఈ అధ్యయనం తోడ్పడేలా సహాయం చేయి.

పిల్లల వయసు, మానసిక పరిణితి మరియు వారి అవసరాలకు తగిన కార్యక్రమాలను క్రింది వాటి నుండి **ఎన్నుకొండి.**

ప్రాచీన అరామీయ (సిరియా) సంతతికి చెందిన నయమాను కథను చెప్పడానికి **2 రాజులు 5:1–16** చదివి సిద్ధకండి. అతడు కుష్ఠువ్యాధి కలిగిన ఒక సైన్యాధికారి. అతని పట్ల దేవునికి గల ప్రేమను అతడు కనగొనడానికి అతని ఇంట్లో పనిచేసే ఒక బాలిక ఎలా సహాయపడిందో ఈ కథ చెప్తుంది.



ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి ఈ కథను చదవవచ్చు చూడకుండా చెప్పగలిగితే ఇంకా మంచిది. తర్వాత ఈ ప్రశ్నలు అడగండి. *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది.)*

- నయమాను ఎటువంటి వ్యక్తి? అతన్నికున్న వ్యాధి ఏమిటి? *(1వ వచనం చూడండి)*
- ఆ అరామీయుల కుటుంబంలో ఇశ్రాయేలు బాలిక ఎందుకు నివసిస్తున్నది? *(2వ వచనం చూడండి)*
- ఆ అమ్మాయి ఒక బానిస అయినా తన యజమానిపట్ల ప్రేమను ఎలా వ్యక్తపర్చింది? *(3వ వచనం చూడండి)*
- స్వస్థత పొందడానికి ఏం చేయమని ఎలీషా ప్రవక్త నయమానుకు చెప్పాడు? *(10వ వచనం)*
- ఎలీషా చెప్పినది విన్న నయమాను ఏమనుకొన్నాడు? *(11వ వచనం)*
- ఎలీషా తనకు ఏ విధంగా చికిత్సచేయాలని నయమాను కోరుకొన్నాడు? *(11వ వచనం. నయమాను తానొక ఐశ్వర్యవంతుడైన ప్రముఖ వ్యక్తి గనుక, ఎలీషా తనను తాకి ఒక అద్భుతాన్ని చేయాలని నయమాను కోరుకొన్నాడు.)*
- ఎలీషా చెప్పినట్టుగా చేయమని ఎవరు నయమానును ఒప్పించారు? *(13వ వచనం)*
- నయమానును స్వస్థపర్చినందుకు ఎలీషా ప్రవక్త ప్రతిఫలం ఎందుకు ఆశించలేదు *(16వ వచనం. తాను ధనవంతుడైనందువల్లనో లేక ప్రాముఖ్యమైన వ్యక్తి అయినందువల్లో దేవుడు స్వస్థపర్చలేదు గాని దేవున్ని నమ్మి ఆయన చెప్పిన మాటకు లోబడినందుల్లనే ఆయన స్వస్థపర్చాడని నయమాను తెలుసుకోవాలని ఎలీషా తలంచాడు)*

నయమాను స్వస్థపర్చబడిన విధానాన్ని నాటికగా ప్రదర్శించండి అవసరమైతే దానిలోని ముఖ్యమైన భాగాలు మాత్రమే ప్రదర్శించండి.

- పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి అవసరమైన ఏర్పాట్లు ఆరాధన యొక్క ముఖ్య నాయకునితో కలిసి చేయండి.
- చిన్నపిల్లలు సిద్ధపడడానికి పెద్ద పిల్లలు సహాయపడేలా చూడండి.
- పెద్ద పిల్లలు గాని లేదా పెద్దవారుగాని క్రింది పాత్రలు ధరించాలి. బానిస అమ్మాయి, నయమాను, నయమాను భార్య, గేహజీ, ఇశ్రాయేలు రాజు, ఎలీషా మరియు కథకుడు! నయమాను చేతిలో ఒక కాగితం ఉంటుంది.
- చిన్నపిల్లలు నయమాను సేవకుల పాత్రలు ధరించాలి.

**కథకుడు:** 2 రాజులు 5:1–16 ఆధారంగా కథ చెప్పండి. తర్వాత నయమాను భార్యతో వారి పనిమనిషి ఏమంటుందో వినండి" అనాలి.

**బానిస అమ్మాయి:** అమ్మా, నా యజమాని తనకున్న కుష్ఠువ్యాధిని బట్టి విచారంగా ఉన్నాడు. నేనాయనకు సహాయపడాలనుకొంటున్నాను. దయచేసి వెళ్ళి ఇశ్రాయేలు దేశంలోని ప్రవక్తను కలవమని చెప్పండి.

**నయమాను భార్య:** నయమాను దగ్గరికెళ్ళి – ఏమండీ మీరు అన్ని ప్రయత్నాలు చేశారు. ఒకసారి ఇశ్రాయేలు దేశంలోని ప్రవక్త దగ్గరికెళ్ళండి. ఒకవేళ అతడు మిమ్మల్ని స్వస్థపర్చగలడేమో!

**నయమాను:** సరే నేను మన రాజును ఈ విషయమై ఒక ఉత్తరం పంపించమని కోరుతాను. (అనిచెప్పి ఇశ్రాయేలు రాజు వద్దకువెళ్ళి తలవంచి నమస్కరించి కాగితాన్ని అతనికివ్వాలి తర్వాత ఇలా చెప్పాలి "మహా ఘనత వహించిన ఇశ్రాయేలు రాజా! మా ఆరాము రాజు వ్రాసిన ఈ వినతి పత్రం చదవండి. నా కుష్ఠురోగాన్ని నయం చేయగల ఆ ప్రవక్త ఎక్కడున్నాడో, చెప్పండి.

**ఇశ్రాయేలు రాజు:** నీ కుష్ఠువ్యాధిని నయం చేయడానికి నేనేమైనా దేవున్నా? మీ రాజు నాతో తగువు పెట్టుకోవాలనుకొంటున్నాడు.

**నయమాను మరియు అతని సేవకులు:** విచారంగా వెళ్ళిపోతారు."ఎంత విచారకరం" ఈ దుర్భరమైన వ్యాధిని ఎవరూ నయం చేయలేరు" వంటి మాటలనుకుంటూ వెళ్తారు.

**గేహజీ:** నయమాను వద్దకు వెళ్ళి తలవంచి నమస్కరించి, సైన్యాధిపతివైన నయమానూ! నా యజమానియైన ఎలీషా ప్రవక్త నిజమైన దేవుని శక్తి ఏమిటో నీకు చూపించగలడు. వచ్చి ఆయనను దర్శించండి.

**నయమాను :** తన సేవకులతో "నేనెంతో శక్తి సామర్థ్యాలు గలవాడను గనుక, నాకు లభించే స్వస్థతకు ప్రతిగా ఎంతో డబ్బివ్వగలను గనుక ఇప్పుడు గొప్ప శక్తిగల కార్యమును చూడబోతున్నారు" అనాలి.

**గేహజీ:** నయమానూ నీవు వెళ్ళి యోర్దానునదిలో ఏడుసార్లు స్నానం చేయాలని నా యజమాని నీకు చెప్పమన్నాడు.

**నయమాను:** (కోపంగా) లేదు! నేనా మురికి నీళ్ళలో స్నానం చేయను. మా దేశంలో ఇంకా మంచి నదులున్నాయి. వాటిలో నీళ్ళు స్వచ్ఛంగా ఉంటాయి.

**సేవకులు:** ఒకవేళ ప్రవక్త ఏదైనా కష్టమైన పని చేయమని చెప్పినట్లయితే నీవు చేస్తావు కదా, ఇదెందుకు చేయగూడదు? అని ఒకరు "దయచేసి వెళ్ళండి" అని ఒకరు "దేవుని ప్రవక్త చెప్పినట్టు చేసి చూడండి" అని ఒకరు చెప్పాలి.

**నయమాను:** ఏడుసార్లు నదిలో మునిగినట్టుగా చేయాలి.

**సేవకులు:** చూడండి అతని కుష్ఠువ్యాధి పోయింది అని ఒకరు అతనికి స్వస్థత దొరికింది అని ఒకరు చెప్పాలి.

**నయమాను:** ఎలీషా వద్దకు వెళ్ళి "ఈ గొప్ప అద్భుతం చేసినందుకు నీకు తగినంత పారితోషికం ఇస్తాను.

**ఎలీషా:** వద్దు, దేవునికి డబ్బివ్వనవసరం లేదు. ఆయన నిన్ను స్వస్థపర్చాడు ఎందుకంటే ఒక్కడే అయిన నిజమైన దేవుడెవరో నీవు తెలుసుకోవాలని ఆయన కోరుతున్నాడు.

**నయమాను:** తన ఇంటికి వెళ్ళి పనిచేసే అమ్మాయి ముందు తలవంచి చాలా వందనాలు అమ్మాయీ! నేను నీ దేశం నుండి నిన్ను బానిసగా పట్టుకొని వచ్చినా నా పట్ల నీవు శ్రద్ధ చూపించావు.

**కథకుడు:** నాటిక ప్రదర్శించడంలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి. చూసిన పెద్దలకు కూడ వందనాలు చెప్పాలి.

**ప్రశ్నలు:** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించి నట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్దల నడగవచ్చు.

పిల్లలు నదిలో స్నానం చేస్తున్న వ్యక్తి పటాన్ని చూస్తూ గీయాలి.

- పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించాలి.
- దేవుడు పాపాన్ని క్షమిస్తాడని, స్వస్థతనిస్తాడని అందరూ గ్రహించడానికి చిన్నపిల్లల ప్రేమను ఆయన ఉపయోగించు కొంటాడని అది జ్ఞాపకం చేస్తుందని చెప్పాలి.

**చర్చ :** మన సంస్కృతికి భిన్నంగా ఉండే వ్యక్తులను మనం ఏవిధంగా ప్రేమించవచ్చో వారికి ఏవిధంగా పరిచర్య చేయవచ్చో తెలిపే ఉదాహరణలను పిల్లలు చెప్పాలి.

**కవిత :** యోబు 42:1–6 వచనాలను ఒక్కొక్కరు రెండు వచనాల చొప్పున ముగ్గురు పిల్లలు అప్పజెప్పాలి.

పెద్దపిల్లలు కీర్తన 67లోని ముఖ్యాంశాలను ఉపయోగించి అన్ని జనాంగాలపట్ల దేవుని కున్న ప్రేమను వివరిస్తూ కవితలు లేదా పాటలు వ్రాయాలి. ఈ పనిని వారు వారంలో ఎప్పుడైనా చేయవచ్చు.

**కీర్తన 67:2–3 కంఠస్థం చేయండి.**

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, మా వలె కాకుండా భిన్నమైన సంస్కృతి గల వారిని ప్రేమించడానికి మాకు సహాయం చేయి గ్రుడ్డివారిని, చెవిటి వారిని ఇతర సంస్కృతులకు ఇతర మతాలకు చెందిన వారిని ప్రేమించడానికి సహాయంచేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net